పకడ్బందీగా సభలు నిర్వహించాలి: కలెక్టర్

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్యా

గిర్మాజీపేట, డిసెంబర్ 26: ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ప్రజాపాలన సభలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. ప్రజల నుంచి మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె కలెక్టరేట్‌లో ప్రజాపాలన సభలకు సంబంధించి పలు అంశాలపై అధికారులతో సమీక్షించారు. గురువారం నుంచి జనవరి ఆరో తేదీ వరకు పనిదినాల్లో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, ప్రతి వార్డులో కట్టుదిట్టంగా సభలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ అశ్వినితా నాజీ వాకడే, అధికారులు పాల్గొన్నారు.

యువకుడికి జైలు

పర్వతగిరి, డిసెంబర్ 26: పెద్దతండాలో గుగులోత్ సికిందర్ కూతురు అనూష మృతికి కారణమైన అదే తండాకు చెందిన భూక్యా గణేశ్‌కు పదేళ్ల జైలుశిక్షతో పాటు రూ. 25 వేల జరిమానా విధించినట్లు ఎస్సై వీరభద్రారావు మంగళవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. పెద్దతండాకు చెందిన అనూష పర్వతగిరి స్కూల్‌లో 9వ తరగతి చదువుతుండగా గణేశ్ ప్రేమపేరుతో వేధించేవాడు. 2018 డిసెంబర్ 12న ఇంట్లో ఎవరూ లేని సమయంలో గణేశ్ చొరబడి అనూష తలను గోడకు కొట్టాడు. ఆమె దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందింది. తల్లిదండ్రుల ఫిర్యాదుతో అప్పటి సీఐ కే శ్రీధర్‌రావు విచారణ చేపట్టి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టులో రెండో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి నిందితుడు గణేశ్‌కు జైలు శిక్ష విధించారు.

వృద్ధురాలి ఆందోళన

కాశీబుగ్గ, డిసెంబర్ 26: పెద్ద కోడలు ఆస్తిని అక్రమంగా రాయించుకున్నదని ఓ వృద్ధురాలు ఆరోపించింది. నగరంలోని 14వ డివిజన్ సుందరయ్యనగర్‌కు చెందిన ఓడపెల్లి సౌందర్యకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు మృతి చెందాడు. సౌందర్య పెద్ద కోడలు, చిన్న కుమారుడితో నివాసం ఉంటోంది. చిన్న కుమారుడు మద్యానికి బానిస కాగా భార్యాపిల్లలు వదిలి వెళ్లిపోయారు. ఈ క్రమంలో పెద్ద కోడలు ఇటీవల ఓ లాయర్ వద్దకు సౌందర్యను తీసుకెళ్లి ఇంటిని ఆమె పేర రాయించుకున్నది. ఈ విషయం తెలిసిన చిన్న కోడలు వచ్చి ఆందోళన చేసింది. వెంటనే ఎనుమాముల పోలీసులకు ఫిర్యాదు చేయగా వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అయినా పెద్దకోడలు ఇంట్లో నుంచి వెళ్లగొట్టిందని వృద్ధురాలు కాశీబుగ్గ చౌరస్తాలో నిరసన తెలిపింది. తన ఇల్లు ఇద్దరు కుమారులకు సమానంగా ఇవ్వాలని వృద్ధురాలు వేడుకుంది. సీఐ మహేందర్ వృద్ధురాలి కుటుంబ సభ్యులను మరోసారి పిలిపించి ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు.

డబుల్‌బెడ్‌రూం ఇళ్లల్లోకి వెళ్లేందుకు యత్నం

హనుమకొండచౌరస్తా: హనుమకొండ అంబేద్కర్‌నగర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లలోకి వెళ్లేందుకు గుడిసెవాసులు మంగళవారం యత్నించగా సుబేదారి పోలీసులు అడ్డుకున్నారు. గుడిసెల్లో ఉంటున్న తమకు వెంటనే డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికారులు అర్హులను గుర్తించి ఇచ్చేవరకు ఎవరూ వెళ్లవద్దని పోలీసులు హెచ్చరించారు.

కరోనా బాధితుడి కుటుంబానికి నేడు ఆర్టీపీసీఆర్ పరీక్షలు

గిర్మాజీపేట, డిసెంబర్ 26: వరంగల్ నగరంలోని గిరిప్రసాద్‌కాలనీలోని ఒక వ్యక్తికి కరోనా పాజిటివ్ రాగా ఎంజీఎం దవాఖాన ఐసోలేషన్ వార్డులో ఉంచిన విషయం తెలిసిందే. కాగా కరోనా వచ్చిన వ్యక్తి కుటుంబ సభ్యులకు మంగళవారం ర్యాపిడ్ యాంటీజెన్ టెస్ట్ చేయగా ఒకరికి పాజిటివ్ వచ్చిందని.. వారి మిగతా కుటుంబ సభ్యులందరికీ బుధవారం ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేయనున్నట్లు అడిషనల్ డీఎంహెచ్‌వో సుధార్‌సింగ్ తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నెక్కొండను మున్సిపాలిటీగా మారుస్తా: ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ/ చెన్నారావుపేట, డిసెంబర్ 26: నెక్కొండ మండలకేంద్రాన్ని త్వరలోనే మున్సిపాలిటీగా మారుస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండలో మంగళవారం ఎమ్మెల్యే సన్మాన సభను టీపీసీసీ సభ్యుడు సొంతిరెడ్డి రంజిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా కార్యదర్శి హరీశ్‌రెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షుడు పీ హరిప్రసాద్, బండి శివకుమార్, రవీందర్‌రావు, పీ శ్రీనివాస్ పాల్గొన్నారు. చెన్నారావుపేట గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గౌడ సంఘం అభివృద్ధికి సహకరించాలని ఆయనను కోరారు. సంఘం అధ్యక్షుడు జోరు వీరయ్య, కార్యదర్శి దొంతి సంతోష్, గౌరవ అధ్యక్షులు జోరు మల్లయ్య, తాళ్లపెల్లి నర్సయ్య, సభ్యులు పాల్గొన్నారు.

'బయటి వారికి టికెట్ ఇస్తే ఊరుకోం'

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 26: బీజేపీ వరంగల్ పార్లమెంట్ టికెట్ బయటి వారికి ఇస్తే ఊరుకునేది లేదని మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గుండె విజయరామారావు అధిష్ఠానాన్ని హెచ్చరించారు. హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ బీజేపీ సీనియర్ నాయకులకు కేటాయించాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చెటూరి అశోక్ మాట్లాడుతూ గతంలో స్థానికేతరులకు టికెట్ ఇస్తే ఇతర పార్టీలు గెలిచాయని గుర్తుచేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నె మొగిలి మాట్లాడుతూ స్థానికులకే ఎంపీ టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సఫాయికర్మచారి కన్వీనర్ దుప్పటి భద్రయ్య, మార్టిన్‌లూథర్, మధు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank హనుమకొండ 1 శాఖ (2450), గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నం. A2/1, బాలసముద్రం మెయిన్ రోడ్, హనుమకొండ. ఫోన్: 0870-2574477

స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)] (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇకమీదట ''చట్టం''గా రిఫర్ చేయబడుతుంది) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 1,57,50,833.44/- (ఒక కోటి యాభై ఏడు లక్షల యాభై వేల ఎనిమిది వందల ముప్పై మూడు రూపాయల నలభై నాలుగు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత **M/s జ్యోతి టెక్స్‌టైల్స్, ప్రాతినిధ్యం వహించు దాని యజమాని: సామల జ్యోతి, ప్లాట్ నం. 300 A, సర్వే నం. 1791/1, మడికొండ టెక్స్‌టైల్ పార్క్, మడికొండ (గ్రా), కాజీపేట (మం), వరంగల్, తెలంగాణ-506142** వారిని కోరుతూ **10-10-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **21 డిసెంబర్, 2023**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **10-10-2023 తేదీ డిమాండ్ నోటీసు**లో తెలిపిన ప్రకారం **రూ. 1,57,50,833.44/- (ఒక కోటి యాభై ఏడు లక్షల యాభై వేల ఎనిమిది వందల ముప్పై మూడు రూపాయల నలభై నాలుగు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం కొరకు కెనరా బ్యాంక్, హనుమకొండ-1 శాఖ, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నం. A2/1, బాలసముద్రం మెయిన్ రోడ్, హనుమకొండ, వరంగల్, తెలంగాణ-506001 చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ ఆఫీస్ వరంగల్, హనుకొండ జిల్లా-506142, కాజీపేట మండలం, మడికొండ, టెక్స్‌టైల్ పార్క్ వద్దగల దానిలో ప్లాంట్ & మెషినరీ మరియు 538.20 చ.గజాలు లేదా 450.00 చ.మీటర్ల విస్తీర్ణం, సర్వే నం. 1791/1, ప్లాట్ నం. 300పై ఇండస్ట్రియల్ యూనిట్ కలిగిన భూమి మరియు భవనం గల ఆస్తి యావత్తూ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** 18.20 మీటర్ల వెడల్పు రోడ్, **దక్షిణం:** ప్లాట్ నం. 217, **తూర్పు:** 12.20 మీటర్ల వెడల్పు రోడ్, **పడమర:** ప్లాట్ నం. 193.

తేది: 21-12-2023 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హనుమకొండ కెనరా బ్యాంక్.

కెనరా బ్యాంక్ Canara Bank హనుమకొండ 1 శాఖ (2450), గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నం. A2/1, బాలసముద్రం మెయిన్ రోడ్, హనుమకొండ. ఫోన్: 0870-2574477

స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)] (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇకమీదట ''చట్టం''గా రిఫర్ చేయబడుతుంది) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 1,55,12,187/- (ఒక కోటి యాభై ఐదు లక్షల పన్నెండు వేల నూట ఎనభై ఏడు రూపాయలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత **M/s హైమవతి టెక్స్‌టైల్స్, ప్రాతినిధ్యం వహించు దాని యజమాని: సామల హైమవతి, ప్లాట్ నం. 46, సర్వే నం. 1791/1, మడికొండ టెక్స్‌టైల్ పార్క్, మడికొండ (గ్రా), కాజీపేట (మం), వరంగల్, తెలంగాణ-506142** వారిని కోరుతూ **29-09-2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **21 డిసెంబర్, 2023**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **29-09-2023 తేదీ డిమాండ్ నోటీసు**లో తెలిపిన ప్రకారం **రూ. 1,55,12,187/- (ఒక కోటి యాభై ఐదు లక్షల పన్నెండు వేల నూట ఎనభై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం కొరకు కెనరా బ్యాంక్, హనుమకొండ-1 శాఖ, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నం. A2/1, బాలసముద్రం మెయిన్ రోడ్, హనుమకొండ, వరంగల్, తెలంగాణ-506001 చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ ఆఫీస్ వరంగల్, హనుకొండ జిల్లా-506142, కాజీపేట మండలం, మడికొండ, టెక్స్‌టైల్ పార్క్ వద్దగల దానిలో ప్లాంట్ & మెషినరీ మరియు 538.20 చ.గజాలు లేదా 450.00 చ.మీటర్ల విస్తీర్ణం, సర్వే నం. 1791/1, ప్లాట్ నం. 46పై ఇండస్ట్రియల్ యూనిట్ కలిగిన భూమి మరియు భవనం గల ఆస్తి యావత్తూ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం.45, **దక్షిణం:** ప్లాట్ నం. 47, **తూర్పు:** 12.20 మీటర్ల వెడల్పు రోడ్, **పడమర:** ప్లాట్ నం. 03.

తేది: 21-12-2023 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హనుమకొండ కెనరా బ్యాంక్.

కెనరా బ్యాంక్ Canara Bank హనుమకొండ 1 శాఖ (2450), గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నం. A2/1, బాలసముద్రం మెయిన్ రోడ్, హనుమకొండ. ఫోన్: 0870-2574477

స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)] (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇకమీదట ''చట్టం''గా రిఫర్ చేయబడుతుంది) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 1,67,75,208/- (ఒక కోటి అరవై ఏడు లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత **M/s సరిత టెక్స్‌టైల్స్, ప్రాతినిధ్యం వహించు దాని యజమాని: చిట్యాల సరిత, ప్లాట్ నం. 216, సర్వే నం. 1791/1, మడికొండ టెక్స్‌టైల్ పార్క్, మడికొండ (గ్రా), కాజీపేట (మం), వరంగల్, తెలంగాణ-506142** వారిని కోరుతూ **29-09-2023** తేదీగల డిమాండ్ నోటీసు మరియు 13.10.2023 తేదీ గల పత్రికా ప్రకటన జారీ చేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **21 డిసెంబర్, 2023**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **29-09-2023 తేదీ డిమాండ్ నోటీసు** మరియు 13.10.2023 తేదీ గల పత్రికా ప్రకటన తెలిపిన ప్రకారం **రూ. 1,67,75,208/- (ఒక కోటి అరవై ఏడు లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం కొరకు కెనరా బ్యాంక్, హనుమకొండ-1 శాఖ, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నం. A2/1, బాల సముద్రం మెయిన్ రోడ్, హనుమకొండ, వరంగల్, తెలంగాణ-506001 చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ ఆఫీస్ వరంగల్, హనుకొండ జిల్లా-506142, కాజీపేట మండలం, మడికొండ, టెక్స్‌టైల్ పార్క్ వద్దగల దానిలో ప్లాంట్ & మెషినరీ మరియు 538.20 చ.గజాలు లేదా 450.00 చ.మీటర్ల విస్తీర్ణం, సర్వే నం. 1791/1, ప్లాట్ నం. 216పై ఇండస్ట్రియల్ యూనిట్ కలిగిన భూమి మరియు భవనం గల ఆస్తి యావత్తూ మరియు సరిహద్దులు: **ఉత్తరం: 18.20 మీటర్ల వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నం. 217, తూర్పు: 12.20 మీటర్ల వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నం. 193.**

తేది: 21-12-2023 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హనుమకొండ కెనరా బ్యాంక్.

కెనరా బ్యాంక్ Canara Bank హనుమకొండ 1 శాఖ (2450) గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నం. A2/1, బాలసముద్రం మెయిన్‌రోడ్, హన్మకొండ, ఫోన్: 0870-2574477

డిమాండ్ నోటీసు [SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద]

దిగువ వారికి:

రుణగ్రహీత: M/s. పద్మావతి టెక్స్‌టైల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీమతి తాటి పద్మ, ప్లాట్ నం. 19/, సర్వే నం. 1791/1, మడికొండ టెక్స్‌టైల్ పార్క్, మడికొండ (గ్రామం), కాజీపేట్ (మం), వరంగల్, తెలంగాణ - 506142. ప్రొప్రయిటర్ శ్రీమతి తాటి పద్మ భర్త ఆంజనేయులు, ఇం.నం. 4-486, మార్కెట్ రోడ్, కేసముద్రం, వరంగల్ - 506112

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు.

M/s. పద్మావతి టెక్స్‌టైల్స్ కాలానుగతంగా మా **హనుమకొండ 1 శాఖ** నుండి దిగువ రుణాలు/రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు.

క్ర. సం.	లోన్ నెం.	లోన్ స్వభావం/ పరిమితి	మంజూరు తేది	తేది: 19-12-2023 నాటికి వడ్డీతో బకాయి	వడ్డీ రేట్
1	2450773004928	Term Loan	29-04-2019	Rs. 1,21,79,981.28	13.00%
2	125001674440	OD/OCC	08-09-2023	Rs. 20,17,153.74	13.90%
3	170001946330	GECL 1 TL Extension	12-11-2021	Rs. 20,46,567.00	11.25%
4	2450755000032	GECL 1.0 Term Loan	19-06-2020	Rs. 4,80,537.00	11.25%

పై సదరు రుణం/రుణ సదుపాయాలు మా పేరున మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన సంబంధిత డాక్యుమెంట్ల రూపంలో దిగువ షెడ్యూల్‌లో మరింత నిర్దిష్టంగా వివరించబడిన ఆస్తులు తనఖా ద్వారా తగు విధంగా సెక్యూర్ చేయబడినవి. నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున **15-12-2023**న NPAగా బ్యాంక్ రుణాన్ని వర్గీకరించింది. అందువల్ల ఈ నోటీసు తేదీ నుండి అరవై రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో అన్ని రుణాలతో సహా మొత్తం బకాయి **రూ. 1,67,24,239.02 (ఒక కోటి అరవై ఏడు లక్షల ఇరవై నాలుగు వేల రెండు వందల ముప్పై తొమ్మిది రూపాయల రెండు పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 12(2) క్రింద ఇందుమూలంగా మీకు ఈ నోటీసు జారీచేయడమైనది. లేని యెడల సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము.

మా ముందస్తు అనుమతి లేకుండా ఏ విధంగాను షెడ్యూల్‌లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులతో ఎటువంటి వ్యవహారాలు జరుపుట నుండి ఇందుమూలముగా మీరు నిరోధింపబడుతున్నారు. అమలులో గల సబ్జెక్ట్ చట్టం మరియు/లేదా ఏదేని ఇతర చట్టం క్రింద మాకు లభించే ఏవేని ఇతర హక్కులకు ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్ములను కోరడమైనది.

శాఖ రికార్డ్‌లో లభించే చివరిగా తెలిసిన మీ చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ఎక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా డిమాండ్ నోటీసు కూడా మీకు జారీ చేయబడింది.

(గమనిక: క్రిస్టలైజ్ చేయనప్పటికీ కూడా పార్టీ వినియోగించుకున్న ఏవేని నాన్-ఫండ్ బేస్డ్ లిమిట్స్ తెలుపండి).

చర & టైటిల్ హోల్డర్ పేరు: స్టాక్స్ & బుక్స్ డెట్స్ తాకట్టు మరియు ప్లాంట్ & మెషినరీ, ఫర్నిచర్ & ఫిక్చర్స్ తాకట్టు M/s పద్మావతి టెక్స్‌టైల్స్ ప్రొప్రయిటర్ శ్రీమతి తాటి పద్మ

స్థిరాస్తి వివరణ

రిజిస్ట్రేషన్ కార్యాలయం వరంగల్, హన్మకొండ జిల్లా- 506142, కాజీపేట్ మండలం, మడికొండ, టెక్స్‌టైల్ పార్క్ వద్ద గల దానిలో ప్లాంట్ & మెషినరీ మరియు 538.20 చ.గజాలు లేదా 450.00 చ.మీటర్ల విస్తీర్ణం, సర్వే నం. 1791/1 ప్లాట్ నం. 19 పై ఇండస్ట్రియల్ యూనిట్ కలిగిన భూమి మరియు భవనం కలిగిన ఆస్తి మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం. 18, **దక్షిణం:** ప్లాట్ నం.20, **తూర్పు:** ప్లాట్ నం. 34, **పడమర:** 40' వెడల్పు రోడ్డు.

తేది: 26-12-2023 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హనుమకొండ కెనరా బ్యాంక్.

ఆడపిల్లల పెళ్లిళ్లకు సర్కారు అండ : మంత్రి

కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న మంత్రి కొండా సురేఖ

పోచమ్మమైదాన్, డిసెంబర్ 26: ఆడపిల్లల పెళ్లిళ్లకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ ఎల్బీనగర్‌లోని అబ్బూస్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రూ. 2,78,38,000 విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు సంబంధించిన 278 చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బీ కుమారస్వామి, మరుపల్ల రవి, పోశాల పద్మ, గుండు చందనా పూర్ణచందర్, కావటి కవిత, చింతాకుల సునీల్, సురేశ్‌జోషి, గుండేటి నరేందర్, తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సమస్యలను త్వరగా పరిష్కరించాలి

కరీమాబాద్: నగరంలోని 42వ డివిజన్‌లోని మురుగు కాల్వ సమస్యను త్వరగా పరిష్కరించాలని కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాను మంత్రి సురేఖ ఆదేశించారు. తెలంగా ణకాలనీలో డ్రైనేజీని మంత్రి పరిశీలించారు. అనంతరం కరీమాబాద్‌లో కాశీవిశ్వేశ్వర అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న పడిపూజ పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

గిర్మాజీపేట: అండర్ రైల్వేగేట్ ప్రాంతవాసులకు బస్సు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ నేత ఎస్ శ్రీనివాస్ మంత్రి సురేఖకు వినతిపత్రం అందజేశారు. బస్సును పునరుద్ధరిస్తానని ఆమె హామీ ఇచ్చారు.

ఉద్యోగులను కాపాడుకుంటాం : మంత్రి సీతక్క

నర్సంపేట రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

నర్సంపేటరూరల్, డిసెంబర్ 26: ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సర్వాపురం శివారు సాయినగర్‌కాలనీలో మంగళవారం కొత్తగూడ, గంగారం మండలాల ఆదివాసీ సంక్షేమ, సాంస్కృతిక సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజా పాలనలో ఉద్యోగుల పాత్ర కీలకమని ఆమె అన్నా రు. ఈ ప్రాంత అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఉంటుందన్నారు. అనంతరం సీతక్కను ఉద్యోగులు సన్మానించారు. కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ, సాంస్కృతిక సేవా సంఘం నర్సంపేట పట్టణ కమిటీ అధ్యక్షుడు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి స్వామి, లక్ష్మణ్, పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణపై అవగాహన ఉండాలి: నాయిని

సమావేశంలో మాట్లాడుతున్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

వరంగల్, డిసెంబర్ 26: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణపై అధికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. వెంకటేశ్వర గార్డెన్‌లో మంగళవారం బల్దియాలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరైన మాట్లాడారు. పథకాల అమల్లో పారదర్శకత పాటిస్తూ అర్హులకు అందేలా చూడాలన్నారు. కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రజాపాలన కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు గ్రేటర్‌లోని 66 డివిజన్లలో గ్రామసభలు నిర్వహించాలన్నారు. దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. దరఖాస్తు ఫారంతోపాటు ఆధార్, రేషన్‌కార్డు జత చేసి, ఏ డివిజన్‌లోనైనా సమర్పించొచ్చన్నారు. అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, ఎస్‌ఈలు కృష్ణారావు, ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్‌వో శంకర్‌లింగం, డిప్యూటీ కమిషనర్ రవీందర్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరామ లక్షనామ జపయజ్ఞం

హనుమకొండచౌరస్తా/నయీంనగర్: హనుమకొండ బ్రాహ్మణవాడలోని బ్రాహ్మణ భవన్‌లో పరశురామ్ దళ్ ఆధ్వర్యంలో 400 మంది భజన బృందాలు సామూహికంగా లక్ష శ్రీరామనామ జపయజ్ఞం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, తెలంగాణ అర్చక ఉద్యోగ జాక్ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ, ఈవీ శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. హనుమకొండ సర్క్యూట్ గెస్ట్‌హౌస్‌లో నాయినిని కాకతీయ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ట్రస్ట్ బోర్డు సభ్యులు కలిసి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. హనుమకొండలోని విజయ టాకీస్ ఎదురుగా ముదిరాజ్ ఎంప్లాయీస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర కార్యాలయాన్ని ఎమ్మెల్యేలు నాయిని, రేవూరి, గండ్ర ప్రారంభించారు. లష్కర్ సింగారం ఎంప్లాయీస్ సొసైటీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సొసైటీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్‌ను నాయిని సన్మానించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

'ప్రజాపాలన'ను జయప్రదం చేయాలి

ఐనవోలు, డిసెంబర్ 26: ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఐనవోలు, హసన్‌పర్తి మండలాల పంచాయతీ, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు 'ప్రజాపాలన' కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఉండేలా చూసుకోవాలన్నారు. సమీక్షలో ఎంపీపీ మధుమతి, జడ్పీ వైస్ చైర్మన్ శ్రీరాములు, నియోజవర్గ సీపీవో సత్యనారాయణ, మండల ఎస్‌వో నాగేశ్వర్‌రావు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

వరంగల్, డిసెంబర్ 26: ఆరు గ్యారెంటీల అమలులో చేపట్టనున్న ప్రజాపాలన కార్యక్రమంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంపై వచ్చిన విజ్ఞప్తులను మండల పరిధిలో తహసీల్దార్లు, ఎంపీడీవోలను సమన్వయం చేసుకొని వైద్యాధికారులు, ఆశావర్కర్లు, ఆరోగ్య సిబ్బంది స్వీకరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలుపై సమీక్షించారు. ఈ నెల 28 నుంచి ప్రజాపాలనలో ఆరు గ్యారెంటీలపై దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. డీఎంహెచ్‌వో సాంబశివరావు, అడిషనల్ డీఎంహెచ్‌వో మదన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో చాన్స్‌లర్ వరదారెడ్డి

ఎస్సార్ విద్యార్థులకు విదేశాల్లో చదివే అవకాశం: వీసీ దీపక్‌గార్గ్

హసన్‌పర్తి: అనంతసాగర్ ఎస్సార్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదివే ఐదుగురు విద్యార్థులకు చివరి సెమిస్టర్ విదేశాల్లో చదివే అవకాశం కల్పిస్తున్నట్లు ఆ యూనివర్సిటీ వీసీ దీపక్‌గార్గ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ 4వ సంవత్సరం మొదటి సెమ్ చదువుతున్న విద్యార్థులు రుద్రంగి శ్రేయ, ఎం హేమంత్‌కృష్ణ, పీ సాయిప్రీతం, అస్నామహీన్, మర్రి రేవతి పటేల్ ఫ్లోరిడా యూనివర్సిటీలో చివరి సెమిస్టర్ చదివేందుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఆ విద్యార్థులకు చాన్స్‌లర్ వరదారెడ్డి, రిజిస్ట్రార్ అర్చనరెడ్డి, చక్రవర్తి, శశికళ, మార్త, అధ్యాపకులు అభినందించారు.

మంత్రి, ఎమ్మెల్యేలను కలిసిన ప్రతినిధులు

కాశీబుగ్గ, డిసెంబర్ 26: వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు మంగళవారం మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజును వేర్వేరుగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. చాంబర్ మాజీ అధ్యక్షుడు పెంటయ్య, మాజీ ఉపాధ్యక్షుడు గోపాల్‌రావు, మాజీ ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు మొగిలి, చంద్రమౌళి, వేదప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

భీమదేవరపల్లి, డిసెంబర్ 26: బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. ముస్తఫాపూర్‌కు చెందిన గడ్డం రాజిరెడ్డి(58) హుజూరాబాద్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా కొత్తకొండ సబ్‌స్టేషన్ సమీపంలో బైక్ అదుపుతప్పి కింద పడగా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ముల్కనూరు దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడి కొడుకు నవీన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూరు ఎస్సై సాయిబాబు తెలిపారు.

ఉమెన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రావు

కాశీబుగ్గ: నగరంలోని 19వ డివిజన్ లేబర్‌కాలనీకి చెందిన న్యాయవాది బాల్నే శ్రీనివాస్‌రావును ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ సామాన్యులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రియుడితో కలిసి అక్క కొడుకును చితకబాదిన చిన్నమ్మ

సుబేదారి, డిసెంబర్ 26: తన వద్ద ఉంటున్న బాలుడిని అతడి చిన్నమ్మ ప్రియుడితో కలిసి చితకబాదిన ఘటన జులైవాడలో జరిగింది. నిజామాబాద్‌కు చెందిన పన్నెండేళ్ల బాలుడు తల్లి రెండో పెళ్లి చేసుకోగా, అతడు చిన్నమ్మ వద్ద ఉంటున్నాడు. అతడికి మతిస్థిమితంగా లేకపోవడంతో ఆమెతోపాటు ప్రియుడికి ఇబ్బందికరంగా మారినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం బాలుడిని వారు చితకబాదగా స్థానికులు గమనించి సుబేదారి పోలీసులకు సమాచారం అందించారు. వారికి పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి, బాలుడిని అమ్మమ్మ ఊరు నిజామాబాద్‌కు పంపినట్లు తెలిసింది.

'ఆరు గ్యారెంటీలు' అందించాలి

పరకాల, డిసెంబర్ 26: అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమంపై సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 28 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్డీవో శ్రీనివాస్, పలు మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నేడు బల్దియా సర్వసభ్య సమావేశం

వరంగల్, డిసెంబర్ 26: వరంగల్ మహానగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం బుధవారం జరుగనుంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత జరుగుతున్న కౌన్సిల్ సమావేశంలో గ్రేటర్ ఎక్స్ అఫీషియో సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఉదయం 11.30 గంటలకు బల్దియా కౌన్సిల్ హాల్‌లో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ప్రారంభం కానుంది.

మారిన పార్టీల బలాలు

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌లో పార్టీల బలాలు మారాయి. బీఆర్ఎస్ కార్పొరేటర్‌గా గెలిచిన గుండేటి నరేందర్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరారు. దీంతో నలుగురు కార్పొరేటర్ల బలం ఐదుకు చేరింది. కాంగ్రెస్‌కు అదనంగా ఎక్స్ అఫీషియో సభ్యుల సంఖ్య తోడైంది. గతంలో గ్రేటర్ ఎక్స్ అఫీషియో సభ్యులుగా బీఆర్ఎస్ పార్టీకి 9 మంది సభ్యులు ఉండేవారు. మారిన పరిస్థితులతో వారి సంఖ్య సగానికి తగ్గింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎక్స్ అఫీషియో సభ్యుల సంఖ్య నాలుగుకు పెరిగింది. గ్రేటర్ పరిధిలో కొత్తగా తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి గ్రేటర్ ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రమాణం చేయనున్నారు. గతంలో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఉన్న కడియం శ్రీహరి స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి గ్రేటర్‌లో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీనితోపాటు బీఆర్ఎస్‌కు చెందిన ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీ బండా ప్రకాశ్, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి బల్దియా ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

పరకాల: ఆర్టీసీ డిపో పరిధిలో బుధవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ ఎం.రవిచందర్ ప్రయాణికులు 7382926174లో సంప్రదించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073. NT-314383

అమ్మబడును

★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర: 8328620934. NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
రాంనగర్ శాఖ, వరంగల్ అర్బన్ జిల్లా, రీజనల్ ఆఫీస్ : వరంగల్

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1)క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రాంనగర్ శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ తెలిపిన హామీదారులతోపాటు రుణగ్రహీత: **శ్రీ తాటిపల్లి పరమేశ్వరి భర్త లేటు చంద్రశేఖర్** మరియు **కుమారి తాటిపల్లి రుచిత తండ్రి లేటు చంద్రశేఖర్**, నివాసం: ఇం.నం. 1-7-175, రెవెన్యూ కాలనీ, హనుమకొండ, వరంగల్ జిల్లా వారికి **24-11-2022** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **31-10-2022** నాటికి రూ. **38,78,726/- (ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై ఎనిమిది వేల ఏడు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు **01-11-2022** నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ|| వాటితో కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **21 డిసెంబర్ 2023**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **31-10-2022** నాటికి రూ. **38,78,726/- (ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై ఎనిమిది వేల ఏడు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు **01-11-2022** నుండి దానిపై వడ్డీ, వ్యయాలు మొ|| వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రాంనగర్ శాఖ, వరంగల్** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరణ

SRO వరంగల్ పరిధిలో శ్రీమతి తాటిపల్లి పరమేశ్వరి పేరున ఉండి, 200 చ.గజాల విస్తీర్ణం, RC.No.B/1239/287/2019-20, తేది: 12-02-2020 ప్రకారం జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్స్ డైరెక్షన్ మరియు తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన సర్వే నం. 938లో ప్రస్తుతం గల మరియు ప్రతిపాదిత నివాస ఇల్లు మరియు ఖాళీ ప్లాట్ కలిగిన ఆస్తి మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** 80'వెడల్పు రోడ్, **పడమర: సర్వే నం. 938లోని ఖాళీ భూమి, ఉత్తరం: సర్వే నం. 938లోని ఖాళీ భూమి, దక్షిణం: మోతె అమృతమ్మ భర్త లేటు కొమురా రెడ్డికి కేటాయించిన ప్లాట్**

తేది: 21-12-2023 సం/-
ప్రదేశం: వరంగల్ అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్,
అకౌంట్ నం.: 73184370070 ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్.